క్లుప్తంగా

నూతన మద్యం పాలసీ రద్దు చేయాలి



మహాత్ముని విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా మహిళలు

పామూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తెచ్చిన నూతన మద్యం పాలసీ ఆంధ్రప్రదేశ్‌ను మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చుతుందని తక్షణం ఈ పాలసీని రద్దు చేయాలని ఐద్వా మండల కార్యదర్శి సయ్యద్ ఖాదరున్నీసా అన్నారు. నూతన మద్యం పాలసీని నిరసిస్తూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మద్యాన్ని నియంత్రించేలా, నేరాలను అరికట్టే విధంగా నూతన పాలసీ తీసుకురావాలని వినతిప్రతంలో పేర్కొన్నారు. ఇప్పటికే మద్యం వల్ల మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఇన్ని చట్టాలు వచ్చినా మహిళలకు రక్షణ లేకుండా పోతోందని, ఇదే కొనసాగితే నేరాలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. తక్షణం ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే మహిళలను ఐక్యపరిచి ఉద్యమం చేపడతామన్నారు. ఐద్వా సీనియర్ నాయకులు మదారమ్మ, సయ్యద్ రమీజా, కే.ధనలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించం



గ్రామస్తులకు సూచనలిస్తున్న ఎస్సై జి.కోటయ్య

పీసీపల్లి: గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్సై జి.కోటయ్య అన్నారు. గ్రామ సందర్శనలోభాగంగా మారెళ్ల గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. అక్కడ ప్రజలతో సమావేశమై సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.

బూచేపల్లి ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిరండి

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షునిగా ఈ నెల 4వ తేదీ దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ప్రమాణస్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని పార్టీ పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని బైపాస్‌రోడ్డు లో ఉన్న నూతన పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాలభైరవస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కాలభైరవస్వామి

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలోని కె.బిట్రగుంట కాలభైరవస్వామి దేవస్థానంలో బుధవారం అమావాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు గుమ్మడికాయల్లో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఆలయంలో దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం

టంగుటూరు: ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పని కల్పిస్తామని ఏపీఓ సుభాషిణి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఏపీఓ మాట్లాడుతూ గ్రామాలకు ఉపయోగపడే పనులపై అవగాహన కల్పించారు. ఈసీ దివకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ కొండయ్య, కూలీలు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై వ్యక్తి ఆత్మహత్య

సింగరాయకొండ: రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి(40) ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బుధవారం పాతసింగరాయకొండ సమీపంలో జరిగింది. రైల్వేపోలీసుల కథనం ప్రకారం ఇతని ముఖంపై రైలు పట్టా ఎక్కడంతో ముఖం ఛిద్రమైందని, ఆనవాళ్లు తెలియడం లేదని చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వాడుగా రైల్వే జీఆర్‌పీ ఎస్సై అరుణకుమారి అనుమానం వ్యక్తం చేశారు.

మహాత్మా నిను మరువలేం



గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులు



సీఎస్‌పురంలో గాంధీ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా, ఎంపీ మాగుంట



సింగరాయకొండలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

● ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కనిగిరి రూరల్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ..

మహాత్ముని ఆశయాలకు నేటి పాలకులు, ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నారని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలోని మహాత్ముని విగ్రహానికి బుధవారం డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో రాష్ట్రంలో ప్రజా వ్యవస్థ అధోగతి పాలైందన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఒకే రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ మాజీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, సూరసాని మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కోఆప్షన్ సభ్యుడు రహీం, పార్టీ మండల అధ్యక్షులు యక్కంటి శ్రీను, జి. బొర్రారెడ్డి, జి. ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, మహిళా నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

✦ స్థానిక ఎంపీడీపీ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్ఎల్‌వీ హనుమంతరావు, ఎంపీపీ ప్రకాశంలు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై టి.శ్రీరాం, ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంఘ అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలోని పెదయిర్లపాడు పంచాయతీలో సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సేవలను కొనియాడారు.

వెలిగండ్ల: ప్రతి ఒక్కరూ గాంధీ నేర్పిన బాటలో నడవాలని ఎంపీడీఓ మహబూబ్ బాషా, ఈఓపీఆర్‌డీ టి.సుకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లాప్‌మిత్రలు చేసిన సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ టి.సురేష్‌బాబు, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్‌బాషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పామూరు: జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మానవత సంస్థ అధ్యక్షుడు వెండిదండి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం స్థానిక సీఎస్‌పురంరోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మెడబలిమి ముసలయ్య, తోట రమేష్, సేగు కష్టయ్య, పాబోలు శివ, రంగారెడ్డి పలువురు పాల్గొన్నారు.

✦ బీజేపీ, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో వాసవీ మాత ఆలయంవద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ నాయకులు యేల్చూరి బాలకొండలరావు, కొండిశెట్టి వెంకట రమణయ్య, సేగు దరిశి మస్తాన్‌రావు పలువురు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో యువత నడవాలని కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలల డీన్స్ డాక్టర్ రఘుపతి, డాక్టర్ పి.వీరన్నగౌడ్ అన్నారు. గాంధీజయంతి వేడుకలు బుధవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. కదిరి బాబూరావు ఉద్యాన, వ్యవసాయ కళాశాలల్లో డీన్స్, అధ్యాపకులు, విద్యార్థులు మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిచారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మహాత్మాగాంధీ అనుసరించిన బాట ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలబాల వీరాంజనేయస్వామి అన్నారు. మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఆవరణలో మంత్రి స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సత్యం, అహింస గాంధీ నమ్మిన సిద్ధాంతాలని అవి మనకు ఆదర్శనీయమన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ పృథులగిరి లక్ష్మీనృసింహస్వామి ఘాట్‌రోడ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, సర్పంచ్ కదిరి భాస్కర్, గొంటు హనుమారెడ్డి, చేరెడ్డి నరసారెడ్డి, ఆర్ వీరనారాయణ, టి.నరసింహారావు, సారెడ్డి యోగిరెడ్డి పాల్గొన్నారు.

టంగుటూరు: బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సర్పంచ్ ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని కందులూరు సచివాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పసుమర్తి ఆనంద్, సాయి, రామిశెట్టి రాంబాబు, దామచర్ల బసవయ్య, దొడ్ల శ్రీను, పసుమర్తి నోవాహు, బన్ను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎస్సై మాధవరావు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రహ్మయ్య, శ్రీను, ప్రవీణ్ పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద వాసవీ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బచ్చు కోటేశ్వరరావు, యేల్చూరి భవానిలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరాంనగర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ మర్రిబోయిన శ్రీనివాసులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఎం ప్రభాకరరెడ్డి, కుంచాల ప్రసాద్ పాల్గొన్నారు. సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ, మూలగుంటపాడు సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి గ్రామ సభ నిర్వహించి గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

కనిగిరి రూరల్: మహాత్మా గాంధి జయంతి వేడుకలను వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రెవిన్యూ కార్యాలయ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి యూటీఎఫ్, ఏపీటీఎఫ్, బీటీఏ పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పిరమిడ్ సొసైటీ, వివిధ స్వచ్ఛంధ సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఏపీటీఎఫ్ నాయకులు రాజ్‌కుమార్, హజరత్ రెడ్డి, దండే శ్రీనివాసులు, హుస్సేన్, రమేష్, ఒంగోలు వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, యూటీఎఫ్ నాయకులు టి. రమణారెడ్డి, పట్నం నర్సింహులు, ఎం రాము, ఖాజా రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ



పామూరులో గాంధీ విగ్రహం, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళులు



ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో గాంధీకి నివాళి



పీసీపల్లి: పెదయిర్లపాడులో గాంధీ చిత్రపటానికి నివాళులు



కందులూరులో గాంధీ చిత్రపటానికి నివాళులు



హనుమంతునిపాడు: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్సై



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మర్రిబోయిన శ్రీనివాసులు

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న చైర్మన్, కమిషనర్



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న అధికారులు

కనిగిరి రూరల్: స్వచ్ఛతా హీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్‌గఫార్, కమిషనర్ డానియల్ జోసఫ్ అన్నారు. స్వచ్ఛ భారత్ దినోత్సవం, గాంధీ జయంతి పురస్కరించుకుని బుధవారం మున్సిపల్ శాఖ, విద్యార్థులు, మెప్మా, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహిచంచారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం లభిస్తోందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియార్షనందా, వైష్ణవీ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎస్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, హెల్త్ ఇన్‌స్పెపెక్టర్ చెన్నకేశవులు, తమ్మినేని శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను, ఎన్జీవో ప్రతినిధి మంద్రు రమేష్‌ను ఘనంగా సన్మానించారు.

హనుమంతునిపాడు: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని పంచాయతీ విస్తరణాధికారి షేక్ షరీఫ్, ఏపీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వేములపాడు, సీతారాంపురం, కూటాగుండ్ల, నందవనం, హనుమంతాపురం, హాజీపురం, కొండారెడ్డిపల్లి పంచాయతీల్లో గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం వేములపాడు సచివాలయ పరిధిలోని క్లాప్‌మిత్రలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాణి, కొండయ్య, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కత్తి రాజారావు, దేవకరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

సింగరాయకొండ: పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించుకొని వారిని గౌరవించాలని ఒంగోలు డీఎల్‌పీఓ పద్మ అన్నారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీలో బుధవారం గాంధీజయంతి సందర్భంగా పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీఓ డి.జయమణి, ఈఓ శ్రీనివాసరావు, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ చిమట సుధాకర్, వేల్పుల సింగయ్య, శీలం చంటి పాల్గొన్నారు.

నేటి నుంచి దసరా బ్రహ్మోత్సవాలు



ముస్తాబైన వెంకటేశ్వర స్వామి దేవస్థానం



భైరవకోనలో విశిష్ట అలంకరణలో త్రిముఖ దుర్గాదేవి అమ్మవారు

కనిగిరి రూరల్: దసరా బ్రహ్మోత్సవాలకు ఆలయాలు ముస్తాబు చేశారు. 3వ తేదీ గురువారం నుంచి 12వ తేదీ శనివారం వరకు దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు సర్వం సిద్ధం చేశారు. పట్టణంలోని గార్లపేట రోడ్డులో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, దొరువు వద్ద ఉన్న కనక దుర్గమ్మ గుడి, అంకాళమ్మ దేవస్థానాల్లో, మండలంలోని నందనమారెళ్లలోని బాల కోటేశ్వర స్వామి ఆలయంలో దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా విశిష్ట పూజలు నిర్వహించనున్నారు. గార్లపేట రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పదిరోజుల పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపారు. 3వ తేదీ ధ్వజారోహణం, గరుడాళ్వారు పూజ కార్యక్రమాలు, పల్లకి సేవా, ప్రతి రోజు స్వామి కళ్యాణోత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపారు. అలాగే నందనమారెళ్లలోని బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం నుంచి 12వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని వేద పండితులు రామకృష్ణశర్మ తెలిపారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతం మండలంలోని భైరవకోనలో గురువారం నుండి దసరా శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభంకానున్నాయి. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సీఎస్‌పురంలోని కామాక్షీసమేత చంద్రమౌళీశ్వరస్వామి, అయ్యలూరి వారిపల్లెలోని శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ఈమేరకు ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తున్నట్లు ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా భైరవకోన త్రిముఖదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు 3వ తేదీ గురువారం నాడు బాలత్రిపుర సుందరీదేవిగా, 4న రాజరాజేశ్వరీదేవిగా, 5న అన్నపూర్ణాదేవిగా, 6న గాయత్రీదేవిగా, 7న మోహినీదేవిగా, 8న శ్రీగజలక్ష్మీదేవిగా, 9న సరస్వతీదేవిగా, 10న మహిషాసురమర్దినిగా, 11న లలితాదేవిగా భక్తులకు దర్శనమీయనుంది.

పార్టీ నేతలను పరామర్శించిన దద్దాల



లోకిరెడ్డి రమణమ్మను పరామర్శిస్తున్న దద్దాల

కనిగిరి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పార్టీ నాయకులకు వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం పరామర్శించారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి సర్పంచ్ లోకిరెడ్డి రవణమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా దద్దాల, పార్టీ నేతలు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వెంకటేశ్వరపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న గుదే రమణయ్య చౌదరిని దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. దద్దాల వెంట జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎస్ మోహన్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకట రత్నం, భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు రహీం, గొబ్బిళ్ల శ్రీను, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మాజీ సర్పంచ్ అంకిరెడ్డి, సిద్ధారెడ్డి, నాగార్జునరెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, రాజశేఖరరెడ్డి, ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, జి. ఆదినారాయణరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

కనిగిరి రూరల్: మండలంలోని వాగుపల్లి సమీపంలోని పేకాట శిబిరంలో సీఐ ఎస్కే ఖాజావలి, ఎస్సై టి.శ్రీరాం ఆధ్వర్యంలో దాడి చేశారు. దాడిలో ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2.080 నగదు స్వాధీనం చేసు కున్నారు.

19 మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు: స్థానిక కేబీ థియేటర్ సమీపంలో యువకుడు మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై టి.కిషోర్‌బాబు తెలిపారు. మద్యం 19 బాటిళ్లను అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన నవీన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి ఎస్సై తెలిపారు.

ఉరుములు మెరుపులతో వర్షం

కనిగిరి రూరల్: కనిగిరి ప్రాంతంలో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వర్షం ధాటికి విద్యుత్ సరఫరాకు పలు చోట్ల అంతరాయం కల్గింది. గాలి వర్షం ధాటికి పలు గ్రామాల్లో చెట్ల కొమ్మలు విరిగి రోడ్డు మీద పడ్డాయి. పట్టణంలోని ప్రధాన వీధులన్నీ మురికి నీటి కాలువలన్నీ పొంగి పొర్లాయి. రోడ్లపై మురికినీరు ప్రవహిస్తుండటంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే శివారు గ్రామాల్లో మట్టి రోడ్లన్ని చిత్తడిమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు మర్లపాడు విద్యార్థులు



అభినవ్

టంగుటూరు: స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సింగరాయకొండ ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించిన అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీల్లో మర్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గుమ్మా కీర్తన, బాలుర విభాగంలో రావూరి జస్వంత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రాధానోపాధ్యాయులు నరసరాజు బుధవారం తెలిపారు. వీరు త్వరలో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీ కౌలస్య తెలిపారు.

టంగుటూరు అంబేడ్కర్ నగర్‌కు చెందిన తుల్లిబిల్లి అభినవ్ 8వ తరగతి విద్యార్థి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు చైతన్య స్కూల్ కరస్పాండెంట్ రవణయ్య, వెంకాయమ్మ తెలిపారు.

10న మండల సమావేశం

సీఎస్‌పురం(పామూరు): మండల సర్వసభ్య సమావేశం స్థానిక పరిషత్ సమావేశ హాలులో ఈనెల 10వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్.ఖాదర్‌బీ తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తిసమాచారంతో సమావేశానికి రావాలన్నారు.

కోడిపందేల జూదరుల అరెస్టు

వెలిగండ్ల: మండలంలోని కొట్టాలపల్లి సమీపంలో గోగులపల్లి పొలాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్న ఇద్దరు జూదరులను ఎస్సై మధుసూదన్‌రావు బుధవారం పట్టుకున్నారు. ఇద్దరు జూదరుల నుంచి కోడిపుంజును, రూ.2300 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్‌రావు తెలిపారు.

ప్రజా సమస్యపై సమరభేరిని జయప్రదం చేయండి

వెలిగండ్ల: ప్రజా సమస్యలపై సమరభేరి ఈ నెల 15 నుంచి నవంబర్ 15 వరకు ప్రచార ఉద్యమం లాగా చేపడతామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఎం పార్టీ శాఖ ఉమ్మడి మహాసభలు బుధవారం వెలిగండ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లక్షలాది ఎకరాల భూములను కాజేసే దురుద్దేశంతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి మౌలిక సవరణలు ప్రతిపాదించిందని, అవి ఆమోదం పొందితే ఆస్తుల స్వభావం మారిపోతుందన్నారు. ముస్లిం మైనారిటీలకు రక్షణ ఉండదన్నారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మండల శాఖ కార్యదర్శిగా రాయళ్ల మాలకొండయ్య, కార్యదర్శిగా రాయళ్ల రమాదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యాసంస్థల తీరుపై ఆగ్రహం

● సెలవురోజుల్లో స్కూల్ నిర్వహణపై ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కనిగిరి రూరల్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు వ్యవహరిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్ పవన్, పీటీఎల్‌యూ జిల్లా నాయకులు ఎస్కే పోలిచర్ల రషీద్ అన్నారు. గాంధీ జయంతి రోజు సెలవు దినమైనా పాఠశాలలు, కళాశాలలను తెరిచి క్లాసులు నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ మేరకు పట్టణంలోని అన్ని ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల వద్దకు వెళ్లి తరగతి గదుల బహిష్కరణ చేయించారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పబ్లిక్ హాలిడేల్లో, దసరా సెలవుల్లో స్కూల్స్ నిర్వహించుకోవని విద్యాశాఖ అధికారులే తమకు తెలిపారని పాఠశాల యాజమాన్యాలు వెల్లడించారు. దీంతో ఏఐఎస్ఎఫ్, పీటీఎల్‌యూ(ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్)ల ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. స్కూల్ నిర్వహించుకోవాలని చెప్పిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సయ్యద్ ఇంప్రాజ్, సురేష్, ప్రవీణ్, ఖాదర్‌వలి, రాజశేఖర్‌రెడ్డి, బాల నారాయణ, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.